జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :216 పేజీలు 8 వెల : 5 శనివారం 16 మే 2026



విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489




## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ

2లో..




## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు

ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

2లో..



ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ద్వారా భారతదేశంలోనే ఆధునిక డ్రోన్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం చుట్టాం. రూ.686 కోట్లతో 8 సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. వీటి ద్వారా 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఒకప్పుడు రాయలసీమ అంటే రతనాల సీమ. ఒకానోక దశలో అనంతపురం ఎడారిగా మారిపోయింది. రాయలసీమ రూపు రేఖలు పూర్తిగా మార్చిన ఘనత ఎన్టీఆర్‌ది. సీమకు నీళ్లు తీసుకురావాలి, ప్రజల జీవితాలను మార్చాలని ఎన్టీఆర్ సంకల్పించారు. ఆయన శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

- •రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్
- •ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- •జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి
- •అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- •దేశ అభివృద్ధిలో ఇక ఎపి కీలక భూమి అన్న చంద్రబాబు

పుట్టపర్తి: దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారు.రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిలవనుందని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం. ఇప్పుడు అడ్వాన్స్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు రావడం ఎంతో కీలకమన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటడంలో ఆపరేషన్ సిందూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని సీఎం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారు చేసి పరీక్షించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్‌తో పాటు పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ఈ కీలక ప్రాజెక్టుతో మరిన్ని డిఫెన్స్ ప్రాజెక్టులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ ఫోర్జ్, హెచ్ఎఫ్‌సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశామని తెలిపారు.

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంక క్షిపణి శక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికి అండగా నిలుస్తుందని సీఎం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభిస్తామని ప్రకటించారు. 2028 నాటికి కడప స్టీల్‌ఎ÷-లాంట్‌ను పూర్తిచేస్తామన్నారు. నాడు ఎన్టీఆర్, నేడు కూటమి ప్రభుత్వం రాయలసీమకు నీరిచ్చేందుకు కృషి చేస్తోందన్నారు.

## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు

యూనివర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ

విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ వెల్లడి



అమరావతి:ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం మరో ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 19 యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ వర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన నియామకాల నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 1,020.. అసోసియేట్ ప్రొఫెసర్లు 334 పోస్టులు.. ప్రొఫెసర్లు 63, లెక్చరర్లు 104 సహా 279 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నియామకాల్లో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీకి అదనపు వెయిటేజ్ వర్తింప చేస్తామని లోకేశ్ తెలిపారు. మే 18వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి మరో ముందడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 4,343 పోస్టులకు గాను ప్రస్తుతం 972 మంది మాత్రమే సేవలు అందిస్తున్నారని ఆయన సోదాహరణగా వివరించారు. అకడమిక్ ఎక్సలెన్స్, రీసెర్చ్, ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎన్ఎసీ, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. పారదర్శక, ప్రతిభ ఆధారంగా ఈ నియామక ప్రక్రియ చేపడతామని వివరించారు.

## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



2లో..



2లో..

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి



## బండి భగీరథ ఫోక్సో కేసు

- ●సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం
- ●గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు

బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హైదరాబాద్: బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలిక, ఆమె కుటుంబ వివరాలు బయటపెట్టిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు.

ఇప్పటికే పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి సంబంధిత యూఆర్ఎల్‌లను ఉన్నతాధికారులకు పంపించారు. ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగారు. బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.



కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికీ తనను గౌరవిస్తారని ప్రస్తావించారు.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

- ●ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- ●రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- ●రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- ●సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు.

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ మిగతా 2లో

ఉదయం

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని



రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు.

వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యూమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల




న్యూఢిల్లీ: ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం
గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.
ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

## ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ: ఉన్నావ్ అత్యాచారం కేసులో జీవితఖైదు పడిన భాజపా బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సెంగర్ జైలు శిక్షను నిలిపివేస్తూ గతంలో దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరపాలని హైకోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా తనను దోషిగా తేల్చడం, యావజ్జీవ కారాగార శిక్ష విధించడంపై సెంగర్ వేసిన అప్పీల్‌ను రెండు నెలల్లోగా పరిష్కరించాలని హైకోర్టును ఆదేశించింది. ఒకవేళ దోషిగా తేల్చడంపై నిర్ణయం తీసుకోలేకపోతే.. యావజ్జీవ శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు దాఖలు చేసిన పిటిషన్‌పైనైనా ఉత్తర్వులు ఇవ్వాలని తెలిపింది. ఈ కేసు అర్హతలపై తాము ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, హైకోర్టు కొత్తగా విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. పోక్సో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఒక ఎమ్మెల్యేను ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణించవచ్చా, లేదా అనే అంశాన్ని కూడా పునఃపరిశీలించాలని సీజేఐ హైకోర్టుకు సూచించారు. 2017లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డారని కుల్దీప్ సింగ్ సెంగర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. సెంగర్‌ను దోషిగా తేలుస్తూ జీవితఖైదు విధించింది. ఆ తర్వాత సుప్రీం ఆదేశాలతో ఈ కేసు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి దిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యింది. దీనిపై గతేడాది చివర్లో విచారణ జరిపిన దిల్లీ హైకోర్టు సెంగర్ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పును బాధితురాలి తరఫు న్యాయవాదులు, సీబీఐ అధికారులు సుప్రీంలో సవాల్ చేశారు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. సెంగర్ విడుదలపై స్టే విధించింది. తాజాగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

## ఎన్నికలు కాగానే పెటరో ధరలు పెంచారు

హైదరాబాద్:ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు



హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సుమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ – బెంగళూరు కారిడార్, హైదరాబాద్– చెన్నై కారిడార్ లో సుమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు



హైదరాబాద్: ఎన్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని
కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

### వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు
వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

# ట్రంప్ కుంపటితో ఆర్థక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమరు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రీ, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను
ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి- ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷-లాట్‌ఫామ్ లింక్డ్ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్‌వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

# ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

న్యూఢిల్లీ: నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం.

# మనమిత్ర వాట్సప్ ద్వారా దర్శనం మరియు ఆర్జితసేవా టికెట్లు

**ఉదయం ప్రతినిధి శ్రీశైలం.**



శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లు కూడా మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు.

దర్శనాలతో పాటు మొత్తం 18 రకాల సేవాటికెట్లను మనమిత్ర వాట్సప్ ద్వారా పొందేఅవకాశం ఉందన్నారు. అదేవిధంగా విరాళాలు కూడా ఈ మనమిత్ర వాట్సప్ ద్వారా చెల్లించే వీలు కల్పించబడిందన్నారు.

భక్తులకు మనమిత్రపై అవగాహన కల్పించేందుకు క్షేత్రపరిధిలో విస్తృతంగా మనమిత్ర బోర్డులను ఏర్పాటు చేయబడటం జరిగిందన్నారు.

అదేవిధంగా క్యూ కాంప్లెక్సు ఎదురుగా మనమిత్ర సహాయ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇంకా సి.ఆర్.ఓ కార్యాలయం, గణేశసదన్ మొదలైనచోట్ల కూడా మనమిత్ర సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.

అలాగే పరోక్షసేవాటికెట్లను కూడా మనమిత్ర ద్వారా పొందవచ్చునని, శ్రీశైలానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా సేవలను పరోక్షంగా జరిపించుకునే వీలుగా దేవస్థానం ఈ పరోక్షసేవలను నిర్వహించడం జరుగుతోందన్నారు.

ఇంకా వారు మాట్లాడుతూ ఆయా పౌరసేవలను సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.

ఆయా సేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు.

కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు.

ఈ వాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన 18 ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు.

భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహణాధికారి కోరారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుని సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో గురువారం రాత్రి ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వినతి పత్రాన్ని సమర్పించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని నిరసన

**కౌతాళం ఉదయం న్యూస్**



:: కేంద్రం పెంచిన పెట్రోల్ డీజిల్ వెంటనే తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్లో రాస్తారోక చేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పేద ప్రజలకు, రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటామని చెప్పి, దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగిసిన వెంటనే లీటర్కు మూడు రూపాయలు చొప్పున పెంచి ప్రజలకు , రైతులకు ,సామాన్య ప్రజల పైభారాలు మోపినారని వారు అన్నారు. ఆటో కార్మికులు ఫైనాన్స్ అప్పులు తెచ్చుకుని ఆటోలు నడిపితే ,ఈ పెట్రోల్, డీజిల్ పెంచడం ద్వారా ఆటోలు కూడా నడపలేని స్థితికి రావడమైనది ,అందుకు పెట్రోల్ కాకుండా ఆటోకు తాడు కట్టి మనుషులే లాగుకునే పోయే పరిస్థితులు,వస్తున్నాయని ,ఆటోకు తాడు కట్టి నిరసన వ్యక్తం చేశారు.. ఈ రాస్తారోకో లో కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ బి. ఈరన్న నాయకులు తాయప్ప, ప్రహల్లాద రెడ్డి ,ఆటో కార్మికులు ఈరన్న , తిప్పయ్య స్వామి, కాజా ,హుస్సేని, శ్రీరామ్ ,ఎల్లప్ప రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# రీసర్వే పారదర్శకంగా జరగాలి.

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్‌లి**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం మండలంలోని సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో జరుగుతున్న రీసర్వే పారదర్శకంగా జరగాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ...... బ్రహ్మంగారిమఠం మండలంలో సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో గత వారం రోజులుగా జరుగుతున్న రీసర్వేలో అవకతవకలు జరుగుతున్నాయని, అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు అనుకూలంగా రి సర్వే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలకు తావివ్వకుండా రీసర్వే అధికారులు భూ హక్కుదారులకు ఆ భూమి చెందేలా రిసర్వేలో గుర్తించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 నుండి 2026వ సంవత్సరం వరకు బ్రహ్మంగారి మఠం మండలంలో వేల ఎకరాలు భూ ఆక్రమణలు జరిగాయని, ఈ ఆక్రమణలు రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరగడం దురదృష్టకరం అని ఆయన అన్నారు. ఈ ఆక్రమణలను బహిర్గతం చేయడానికి 2025 సెప్టెంబర్ లో మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు గోల్డెన్ సర్వే పేరుతో మండలం మొత్తం మీద ఎంత భూమి కబ్జా అయింది ఎన్ని ఎకరాలు హక్కుదారుల చేతిలో ఉంది. సర్వే చేపించడం జరిగింది. అయితే ఆ సర్వేలో భూమిని అయితే గుర్తించారు. గాని ఆ భూమి ఎంతమంది హక్కుదారులకు ఇచ్చారు. ఎంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని రిపోర్టు ఇంతవరకు ఎక్కడ బయట బహిర్గతం చేయకపోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. గోల్డెన్ సర్వే పేరుతో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఖాళీలు ఉన్నాయని కేవలం రాజకీయ పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చినట్లుగా గోల్డెన్ సర్వే తరువాత అధిక సంఖ్యలో భూకబ్జాలు జరిగాయని ఎక్కడ కూడా భూకబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ఇంతకీ గోల్డెన్ సర్వే ఏమైంది గోల్డెన్ సర్వే పేరుతో అధికారులు కాలయాపన చేసి మూడు నెలలపాటు విధులకు దుమ్మా కొడుతూ సర్వేల పేరుతో బయట తిరుగుతూ ప్రభుత్వ నిధులు కూడా దుర్వినియోగం చేశారని ఆయన దుయ్యబట్టారు. సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో చీటీపాయ, సోమిరెడ్డి పల్లె ఆర్ అండ్ ఆర్, ఓబుల్ రాజు పల్లి ఆర్ అండ్ ఆర్,, కొండుగారి పల్లె తిప్ప, నరసన్నపల్లె పొలము అదేవిధంగా వంకలు వాగులు ఇవన్నీ కూడా భారీ మొత్తంలో ఆక్రమణలు జరిగాయని, ఈ రీ సర్వేలో ఆక్రమణలు గుర్తించి హక్కుదారులకు భూములు ఇచ్చేలా రీసర్వే అధికారులు మరియు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కబ్జాదారుల

చేతుల్లో వందల ఎకరాలు ఉన్నప్పటికీ రెవిన్యూ అదధికారులు వారి వైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని ఆయన పేర్కొన్నారు. చుక్కల భూములు వాగు పోరంబోకు మునక ప్రాంతం భూములు ఇవన్నీ కూడా ప్రభుత్వ ఆధీనంలోని భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి. అదేవిధంగా వ్యక్తులకు ఇచ్చిన భూములపై కబ్జాదారుల నుండి ఆ భూమిని కాపాడి భూ హక్కుదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# పల్టీ కొట్టిన ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**ఉదయం న్యూస్ పోరుమామిళ్ల( బి కోడూరు)**



బద్వేల్ నియోజకవర్గం బి. కోడూరు మండలంలోని రామసముద్రం చెరువుదగ్గరి లో పల్టీ కొట్టిన ట్రాక్టర్. ఈ సంఘటనలో అక్కడికక్కడేడ్రైవర్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు బి కోడూర్ మండలంలోని మాధవరాయునిపల్లె నివాసి. ఈ ఘటన తో ఆ గ్రామ ప్రజలు ఆందోళన చెందారు. కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మృతుని కుటుంబానికి సాయం చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ చెక్‌పోస్టుల ఏర్పాటు తనిఖీలను ముమ్మరం చేసిన: కరీంనగర్ కమిషనరేట్ పోలీస్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ రవాణా నివారణే ధ్యేయంగా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచడంతో పాటు విధుల్లో ఉండే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు, భద్రతా పరికరాలను సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కరీంనగర్ పరిధిలోని మగ్దూంపూర్ చెక్‌పోస్టును సీపీ గురువారం అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లు, సరిపడా లైటింగ్ వసతి మినహా మిగిలిన రక్షణ పరికరాల కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందిస్తూ తనిఖీలలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా శనివారం నుండి ప్రతి చెక్‌పోస్టు వద్ద అన్ని రకాల వసతులను విధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను సీపీ ఆదేశించారు.

ఇకపై ప్రతి చెక్‌పోస్టు వద్ద రాత్రి వేళల్లో తనిఖీల కోసం 3 టార్చ్ లైట్లు,వాహనాలను నిలిపివేసేందుకు మరియు సిబ్బంది రక్షణ కొరకు 3 ఎల్ఈడీ బాటన్లు, అత్యవసర అలర్ట్‌ల కోసం సిబ్బంది వద్ద విజిల్స్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వీటితో పాటు చెక్‌పోస్టుల గుండా వెళ్లే ప్రతి వాహనం మరియు వ్యక్తుల కదలికలను నిరంతరం రికార్డ్ చేసేందుకు వీలుగా 2 సీసీటీవీ కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేసి పక్కా నిఘా ఉంచాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో సిబ్బంది సుదూర ప్రాంతాల వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా తగినన్ని లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లను ధరించాలని, అత్యవసర సమాచార మార్పిడి కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ బేస్ సెట్లను ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. అలాగే చెక్‌పోస్టుల మీదుగా రాకపోకలు సాగించే అనుమానాస్పద వాహనాల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగా రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, చట్టవిరుద్ధమైన రవాణాకు అడ్డుకట్ట వేసేందుకే ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు సీపీ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలు మరియు వాహనదారులు చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ప్రక్రియ లో చేరే విద్యార్థులకు సంబంధించి లక్కీ డ్రా ను

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో జరిగింది**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో 3 వ తరగతిలో మొత్తం 5 సీట్లు ఉండగా 3 మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని వారికి నేరుగా సర్టిఫికెట్ వెరిఫై చేసి 3 తరగతిలో అడ్మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. 5వ తరగతిలో మొత్తం 3 సీట్లు ఉండగా 5 దరఖాస్తు చేసుకోగా వీరికి లక్కీ డ్రా ద్వారా 3 గురిలో ఒక బాలిక ఇద్దరు బాలురనీ ఎంపిక చేశారు. ఒకరిని రిజర్వ్ లో ఎంపిక చేశారు. ఇందులో ఎంపికైన ఎస్టీ విద్యార్థులకు సర్టిఫికెట వెరిఫై చేసి సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఆయా తరగతులలో విద్యను అభ్యసిస్తారని తెలిపారు. బాగా చదవాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

కలెక్టర్ వెంట ఏ ఓ రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం.

విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు.

ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి.. విద్యార్థులు ఈ పుస్తకాలు,ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.

మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. లైబ్రరీ అనేది చదువుకునేందుకు మంచి అవకాశమని, మిగతా వారితో పోటీ పడే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. తాను కూడా లైబ్రరీలో చదివానని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులు వార్త పత్రికలు చదవాలని సూచించారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని వివరించారు. సమయం చాలా విలువైందని, సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్ట్ కు నిర్ధిత గడువు పెట్టుకొని చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప,జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయండి...ఆర్డీవో ఓబులేసు



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

పత్తికొండ ఆర్డిఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో ఓబులేసు శుక్రవారం రోజున తుగ్గలి తహసిల్దార్ రవి అధ్యక్షతన జియో మైసూర్ సంస్థ ప్రతినిధులతో తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం నందు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో భాగంగా ఆర్డీవో ఓబులేసు మాట్లాడుతూ జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పనులకు సంబంధించిన భూసేకరను త్వరగా చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జియో మైసూర్ భూసేకరణకు ఎర్రగుడి,పగిడిరాయి,జొన్నగిరి గ్రామాలలో గల ప్రభుత్వ భూములను, ఆసైన్డ్ భూములను,పట్టా భూములకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్, మండల సర్వేయర్ సుధాకర్,విలేజ్ సర్వేయర్ రాజశేఖర్, జియో మైసూర్ సంస్థ జీ.యం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## తాడిపత్రి పట్టణంలో అనాథ వృద్ధ మహిళ మృతి...



దహన సంస్కారాల కోసం 10,000ఆర్థిక సహాయం చేసిన ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సభ్యులు...

**తాడిపత్రి మే 15 ఉదయం న్యూస్**

ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ కి సమీపాన డాక్టర్ ఆనంద్ స్వరూప్ కాలనీలో ఉన్నటువంటి అనాధ వృద్ధ మహిళ కీర్తిశేషులు శ్రీమతి నాగరత్న భాయ్ అంత్యక్రియల నిమిత్తం దహన సంస్కారముల కొరకు పదివేల రూపాయలు అక్కడి నిర్వాహకులకు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ పరమాత్ముని యొక్క ఆశీర్వాదంతో ఇటువంటి సేవ చేసే అదృష్టం కలిగిందని పరమాత్ముని కి కృతజ్ఞతలు తెలియజేసిరి. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు గౌరవ అధ్యక్షులు గుర్రప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ సభ్యులు మంజులవాణి మరియు వీధిలోని వారు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కొరకు కృషి చేస్తున్న పోలీసులు

మహిళలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల వ్యాప్తంగా మహిళల రక్షణ కర్తవ్యం కొరకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. జిల్లా పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గల పలు గ్రామాల యందు పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, తుగ్గలి ఎస్ఐ నరేష్,జొన్నగిరి ఎస్సై మల్లికార్జున లు తమ సిబ్బందితో కలిసి మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారు. మహిళల యొక్క భద్రతే పోలీసుల యొక్క మొదటి కర్తవమని పోలీసు అధికారులు మహిళలకు తెలియజేస్తున్నారు. తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా తుగ్గలి ఎస్ఐ నరేష్ తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గల పలు గ్రామాల యందు మహిళలకు చిన్నారులకు వారి భద్రత పట్ల భరోసా కల్పిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల యందు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలిసి అన్ని గ్రామాల యందు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ప్రతిరోజు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలపై,చిన్నారులపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలపై ఆయన అవగాహన కలిగి ఉండాలని,ప్రస్తుత సమాజంలో మహిళలపై,చిన్నారులపై జరుగుతున్నటువంటి మోసాల గురించి,ఐవిఆర్ఎస్ కాల్స్ వారు అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్క మహిళ తమ ఫోన్ నందు శక్తి యాప్ను తప్పకుండా ఇన్స్టాల్ చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ శక్తి యాప్ లోని జిపిఎస్ ఆధారంగా పది నిమిషాలలోపు పోలీసులు అక్కడికి చేరుకొని మహిళలను రక్షించడం జరుగుతుందని వారు తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో జరుగుతున్న డిజిటల్ మోసాలపై కూడా మహిళలు అప్రమత్తంగా ఉండాలని వారు తెలియజేశారు. అదేవిధంగా మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు తెలియజేశారు. మహిళలపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలను 100,112 నంబర్లకు కాల్ చేసి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని వారు తెలియజేశారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలను నిర్వహిస్తే అటువంటి వారిపై తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలియజేశారు. బాల్య వివాహాలు ఎవరైనా నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచబడతాయని పోలీసు అధికారులు మహిళలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని గల గ్రామ సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది కూడా గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి జొన్నగిరి పోలీస్ సిబ్బంది,గ్రామ సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిల్లులో దిగుమతి లో జాప్యం కాకుండా ఎక్కువ మంది హమాలీలను సమకూర్చుకుని దిగుమతి వేగవంతం చెయ్యాలని

జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



శుక్రవారం దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలోని లలిత పరమేశ్వర ఇండస్ట్రీస్,అక్బర్ పేట-భూంపల్లి మండలం మోతే గ్రామంలో భారతి ఇండస్ట్రీస్, మంజునాథ ఇండస్ట్రీస్, దౌల్తాబాద్ మండలం ముత్యం పేట గ్రామంలోని స్వాతి ఇండస్ట్రీస్,రాయపోల్ మండలంవడ్డేపల్లి గ్రామంలోనీ శివ సాయి బాలాజీ ఇండస్ట్రీస్ లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనికి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలంటే లారీలు ట్రాక్టర్ లలో మిల్లులకు పంపించిన ధాన్యాన్ని దిగుమతిలో జాప్యం చేయకుండా వెనువెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువమంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్ లా వారిగా పని చేయించాలని ఆదేశించారు.

గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని రైతులకు సూచించారు.

ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలెజ్మెంట్, ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు వేగంగా దిగుమతి చెయ్యాలని ఆదేశించారు.

వచ్చే ఖరీఫ్ లో సన్న వడ్లను పండించాలని,సన్న వడ్లకు బోనస్ తో పాటు మన జిల్లాలో పండించిన బియ్యం జిల్లాలోని ప్రజలకు సరిపోతుందని సూచించారు. రేషన్ షాప్ లలో సన్న బియ్యం సరిపోక వేరే జిల్లాల నుండి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు.

కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ పెరుగుదల ప్రజా జీవనం పై తీవ్ర ప్రభావం...

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెట్రోల్ మరియు డీజిల్ ధరలు పెరగడం సాధారణ ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం అవుతుందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ అన్నారు. శుక్రవారం ఆర్ఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా ఉన్న సమయంలో ఇంధన ధరల పెంపు రైతులు, మధ్యతరగతి కుటుంబాలు, చిన్న వ్యాపారులు మరియు రవాణా రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది అన్నారు .పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, దాని ప్రభావం కూరగాయలు, ధాన్యాలు, పాలు వంటి నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతోంది అన్నారు.. ముఖ్యంగా రైతులు వ్యవసాయ పనుల కోసం డీజిల్పై ఆధారపడటంతో వారి ఉత్పత్తి వ్యయం మరింత పెరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

ప్రభుత్వం వెంటనే ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇంధన ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్ర మరియు రాష్ట్ర పన్నులను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

ప్రజల ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకమైన ధరల విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇంధన ధరల పెంపు వల్ల ఏర్పడుతున్న భారాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రం లోని బిజెపి వలెనే డాలర్ తో పాటు రూపాయి భారీగా పడిపోవడం. పెట్రోల్ డీజిల్ పెరగడం బిజెపి వలనే అని,ఈ దేశానికి బిజెపి హానికరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, రెడ్డి సాయి, నగర నాయకులు నీలకంఠ పాల్గొన్నారు

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించారు...ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, పెన్షన్లు, రేషన్, విద్యుత్, తాగునీరు, రోడ్లు, ఆరోగ్యం తదితర సమస్యలను ఒక్కొక్కరిగా తెలుసుకుని, సంబంధిత శాఖ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి ప్రజలకు తక్షణ పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు సూచించారు.....ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందాలని, ప్రతి సమస్యకు పారదర్శకంగా పరిష్కారం చూపించడమే తమ లక్ష్యమని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా గారు కూడా ప్రజల సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు..ప్రజల సమస్యలను నేరుగా విని, వెంటనే స్పందిస్తూ ప్రజలకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు, జిల్లా కలెక్టర్ గారు... .

# పోలకల్‌లో జనగణన పనుల తనిఖీ చేసిన తహసిల్దార్ వెంకట లక్ష్మీ

**ఉదయం ప్రతినిధి సి బెలగల్ 15-05-2026**



ఈ నెల 20లోపు మిగిలిన ఇళ్ల ఎన్యూమరేషన్ పూర్తి చేయాలని సి బెలగల్ తహసిల్దార్ వెంకటలక్ష్మి


ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణన--2026 కార్యక్రమం భాగంగా హౌస్ ఎన్యూమరేషన్ ప్రక్రియ మండలాల్లో వేగవంతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సి.బెళగల్ మండలం పరిధిలో జనగణన పనులు విస్తృతంగా జరుగుతున్నాయి. మండలంలో మొత్తం 105 మంది ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలను నమోదు చేస్తున్నారు.

మండల పరిధిలో ప్రస్తుతం సుమారు 73 వేల మంది జనాభా ఉండగా, ఇప్పటివరకు దాదాపు 40 వేల మంది ప్రజల వివరాలను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని మొత్తం 15,642 ఇళ్లలో ఇప్పటివరకు సుమారు 9 వేల ఇళ్ల హౌస్ ఎన్యూమరేషన్ పూర్తయిందని వెల్లడించారు.

జనగణన ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవడంతో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో శు క్రవారం రోజు పోలకల్ గ్రామంలో కొనసాగుతున్న జనగణన హౌస్ ఎన్యూమరేషన్ పనులను అధికారులు తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించి ఎన్యూమరేటర్లకు పలు సూచనలు అందించారు. జనగణనలో ప్రతి కుటుంబం వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు . ప్రజలు కూడా తమ కుటుంబ వివరాలను సరైన విధంగా అందించి జనగణన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. మండలంలో ఇంకా మిగిలి ఉన్న సుమారు 6 వేల ఇళ్ల ఎన్యూమరేషన్ పనులను ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు జనగణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

# పట్టణంలోని సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కాశీం వలి మాట్లాడుతూ పట్టణంలోని శివారు ప్రాంతంలో తాగునీరూ ప్రజలకు రావడంలేదని, అన్ని ప్రాంతాలకు మున్సిపాలిటీ వాటర్ అందేలా చూడాలని ,అంబేద్కర్ సర్కిల్ నుంచి గంజిల్లా రోడ్డు బిటి రోడ్డు ను తొందరగా పూర్తి చేయాలని, గాంధీనగర్, లక్ష్మీపేట తదితర ప్రాంతాలలో రోడ్లను కొత్త రోడ్డు వేయాలని , మున్సిపల్ వాటర్ పాచిగా వస్తూ (పచ్చని రంగు మారి) ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని , శివ సర్కిల్ సోమప్ప సర్కిల్ కమిటీ రోడ్డు గోనెగండ్ల బైపాస్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని, పట్టణంలో చలవ పందిల్లు ఏర్పాటు చేయాలని , షాపులలో ప్లాస్టిక్ మరియు ప్లాస్టిక్ కవర్ల అమ్మటాన్ని నిషేధించాలని ,డ్రైనేజీలు ఎప్పుడు ఎప్పటికీ క్లీన్ చేయాలని , పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరేష్ యాదవ్ ,ముస్తఫా,అసిఫ్, లోకేష్, అజయ్,షబ్బీర్ పాల్గొన్నారు.



# పత్తికొండ రెవెన్యూ డివిజన్ సమస్యల పరిష్కారానికి దశలవారీ చర్యలు తీసుకోవాలి

- డీసీసీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ

నూతనంగా పత్తికొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఒబులేసు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రెవెన్యూ సంబంధిత సమస్యలను ఆర్డీఓ గారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామ వంతెన నిర్మాణం మరియు పత్తికొండ ప్రధాన రహదారి వెడల్పు వంటి సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ముఖ్యంగా భూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్లు, సర్వే పెండింగ్ అంశాలు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవల్లో జాప్యం వంటి సమస్యలను చర్చించి, వాటిని దశలవారీగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రజల ప్రయాణ సౌకర్యార్థం తుగ్గలి నందు మార్కాపురం రైలును నిలపాలి

ఏడిఆర్ఎం కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నాయకులు నవీన్ రెడ్డి.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రజల ప్రయాణ సౌకర్యార్థం గుంతకల్ -- మార్కాపురం (57407), మార్కాపురం -- గుంతకల్ (57408) రైళ్ళను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని గుంతకల్ లోని డిఆర్ఎం కార్యాలయం నందు అడిషనల్ డివిజన్ రైల్వే మేనేజర్ బి.ఎస్ శివప్రసాద్ కు బతికున్న నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నవీన్ రెడ్డి మాట్లాడుతూ తుగ్గలి రైల్వే స్టేషన్ సమీపంలో భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన జొన్నగిరి గోల్డ్ మైన్స్,అశోకుని శిలా శాసనాలు,ప్రసిద్ధిగాంచిన పెరవలి రంగనాథ స్వామి ఆలయం తోపాటు నియోజకవర్గ కేంద్రం పత్తికొండ కూడా దగ్గర్లోనే ఉందన్నారు. అలాగే పత్తికొండ, తుగ్గలి మండలాలు చెందిన విద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారులు, రైతులు ప్రతిరోజూ గుంతకల్,డోన్, నంద్యాల,శ్రీశైలం ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం తగిన రైలు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గుంతకల్ -- మార్కాపురం మధ్య నడుస్తున్న ప్యాసింజర్ రైలును తుగ్గలిలో ఆపితే వేలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ప్రత్యేకంగా విద్యార్థులు విద్యాసంస్థలకు,చిన్న వ్యాపారులు వ్యాపార అవసరాలకు,రైతులు మార్కెట్ అవసరాలకు సులభంగా ప్రయాణించేందుకు ఈ హాల్ట్ ఎంతో దోహదపడుతుందని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే హాల్ట్ మంజూరు చేయాలని కోరారు. రైలు నిలుపుటకు వినతి పత్రం ఇవ్వడానికి తుగ్గలి గ్రామ ప్రజలు, రైతులు,ఆటో యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడిఆర్ఎం శివప్రసాద్ మాట్లాడుతూ తుగ్గలిలో మార్కాపురం ప్యాసింజర్ రైలు ఆపేందుకు చర్యలు చేపడతాయని,తాము రైల్వే బోర్డుకు తుగ్గలి లో రైలును ఆపాలని ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చక్రాల లక్ష్మన్న, మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణస్వామి,ఆటో యూనియన్ నాయకులు శేఖర్,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం..

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ కుటుంబం అంటే భార్య భర్త కొడుకులు కూతుళ్ళు మనవలు మనవరాళు ౄ.తల్లీ తండ్రి, అక్కాచెల్లెళ్ళు, అన్నదమ్ములు కలిసికట్టుగా ఉంటే అదో..ఆదర్శ కుటుంబం,మంచి కుటుంబం, బంగారు కుటుంబం అనొచ్చు. మన కుటుంబ గౌరవం కాపాడటానికి ఏమాత్రం వెనుకాడకూడదు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు.ఇదో ఉమ్మడి కుటుంబం..వ్యవస్థ అతి ప్రాచీనమైన మంచి వ్యవస్థ ఇది. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర ప్రేమాభిమానాలు, సహాయ సహకారాలు ఉంటే ఆకుటుంబ పరంపర కొనసాగుతుంది.మన ఇంటిపేరే మనకో గౌరవం తెచ్చిపెడుతుంది. ఇంటిపేరుతోనే ప్రఖ్యాతులైన వారు ఎంతోమంది ఉన్నారు. సిరిసంపదలు కన్నా గౌరవ ప్రతిష్టలే ముఖ్యం.మన కుటుంబ ప్రతిష్టను మనమే హైట్స్ కి తీసికెళ్ళగలగాలి. ఐతే గత మూడు దశాబ్దాలుగా పారిశ్రామికరణ, ఉపాధి అవకాశాలు, టెక్నాలజీ అభివృద్ధి వలన జీవనశైలిలో పెను మార్పులు, ఆలోచనా విధానంలో మార్పులు, స్వార్థ చింతన, సంపాదనే లక్ష్యం..వంటి పలు కారణాల వలన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు. అటాచ్మెంట్ ప్లేస్ లో డిటాచ్మెంట్ చోటుచేసుకుంది. పిల్లలికి మేనమామ మేనత్త పిల్లలు ఎవరో కూడా తెలియకుండా పోతోంది. దగ్గరి సంబంధాలు కలుపుకోవడం తగ్గిపోయి, తెలియని వ్యక్తులతో,యువత ఎగబడటం మొదలైంది. బాంధవ్యాలు కుంటు పడుతున్నాయి. చదువులు కేరీర్ లైఫ్ స్టైల్ అంటూ దూరదేశాలకు విదేశాలకు వెళ్లి సెటిలవ్వడంతో,కని పెంచి చదివించి ప్రయోజకులిని చేసిన తల్లిదండ్రులు అంటే లెక్క లేకుండా పోతోంది. ఉమ్మడి కుటుంబం వ్యవస్థ కుప్పకూలింది..ఇది దృష్టిలో పెట్టుకొని ఐక్యరాజ్యసమితి 1994 లో ఏటా మే 15న అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం జరపాలని నిశ్చయించింది.కుటుంబ వ్యవస్థను పటిష్టం చేసేవిధంగా పలు చర్యలు తీసుకుంటు న్నప్పటికీ ఫలితాలు పెద్దగా కనపడటం లేదు.కుటుంబం ఐక్యంగా ఉంటేనే ఆ కుటుంబంలో ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా ఎదుర్కొనే బలం ఉంటుంది..పరిష్కారానికి మార్గాలు దొరుకుతాయి. కుటుంబ సభ్యులంతా ఒకచోట ఉండకపోయినా అవసరం వచ్చినప్పుడు నిలబడాలి. ఇటువంటి అంశాలలో అవగాహన కల్పిచడమే ధ్యేయంగా అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా యు ఎన్ ఓ సంస్థ కార్యక్రమాలు చేపడుతుంది. కలసివుంటే కలదు సుఖం అని అప్పుడు అనుకునేవారం.ఒక స్పష్టమైన మార్పు ఏమిటంటే..మన దగ్గర బంధువులు వస్తే సరదా పడే వాళ్ళం.వాళ్ళు వెళ్ళిపోతారంటే ఏడుపు వచ్చినంత పని అయ్యేది. ఇప్పుడా పరిస్థితే లేదు,ఆ రోజులు తిరిగిరావు కనీసం ఐదారుగురు పిల్లల్ని కనేవాళ్ళం. ఉమ్మడి కుటుంబం వ్యవస్థ మరింత పటిష్టం అయ్యేది. ఇప్పుడు పేరెంట్స్ కి, తోడపుట్టిన వారికి దూరంగా ఉంటూ,వన్ ఆర్ నన్ పద్ధతిలో నేటి యువతరం ఉన్నప్పుడు ఉమ్మడి కుటుంబం ఊసే ఉండదు.ఆరోజులు ఆ బంధుత్వాలు..ఆ బంధాలు నేటికీ మనకి మరపురాని జ్ఞాపకాలే కదా..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

## రైల్వే సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తాను



**దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా వెల్లడి**

**దాచేపల్లి, ఉదయం న్యూస్, మే 15 :**

నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలంలోని నడికుడి రైల్వే స్టేషన్ ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు రాధా తెలిపారు. ఈ సందర్భంగా రాధా స్టేషన్ సందర్శిస్తున్న సమయం లో కొన్ని సమస్యలను తాను గమనించినట్లు రాధా విలేకరులకు తెలిపారు. ముఖ్యంగా ప్లాట్‌ఫారమ్ నెం.2 మరియు 3ల రీనోవేషన్ పనుల కోసం ప్లాట్‌ఫారమ్‌ను తొలగించడం వల్ల, ఆ వైపున రైళ్లు ఆగిన సమయంలో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించాం అని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత రైల్వే అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లడం జరిగింది రాధా తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌లోని స్టాల్స్‌లో నీటి బాటిళ్లు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న విషయాన్ని రాధా గుర్తించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాధా కోరడం జరిగింది. నడికుడి ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో, స్థానిక ప్రజల సౌకర్యార్థం కొన్ని ముఖ్యమైన రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఆ అంశాన్ని కూడా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి తీసుకెళ్లి, వారి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాధా ఎంఆర్పిఎస్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాధా విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తమకు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారని రాధా విలేకరులకు తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకుని సమస్య ఎక్కడ ఉన్నా అక్కడే పరిష్కార దిశగా పని చేయడం కూటమి నాయకుల ప్రధాన కర్తవ్యం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త రాము, రైల్వే అధికారి కృపాకర్, స్టేషన్ మేనేజర్ కుందన్ కుమార్, ఇంటెలిజెన్స్ ఎస్ఐ ప్రసాద్, కూటమి నాయకులు ఫ్యూషన్, జొన్నలగడ్డ మణికంత, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి సత్యానందం, ఎమ్మార్పీఎస్ దాచేపల్లి మండల కన్వీనర్ వెల్పుల మహేష్, జంగాల అమర్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి మేలు చేయని కూటమి ప్రభుత్వానికి రైతు పండుగ నిర్వహించే అర్హత లేదు.

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా వ్యవహరించి వ్యవసాయం పండుగ చేస్తే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర వేసుకొని వ్యవసాయాన్ని దండగ చేసిందని ఈ ప్రభుత్వానికి రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించే అర్హత లేదని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా రైతు పోరాట సమితి మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉచిత పంటల భీమాకు రైతుల తరఫున ప్రభుత్వమే భీమా ప్రీమియంను చెల్లించి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా బీమా పరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాలోకి జమ అయ్యే పరిస్థితులు మనం చూసామని,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకానికి మంగళం పలికి గడిచిన రెండు సంవత్సరాలుగా రైతులు పంటలవారీగా ప్రీమియం ను సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించినప్పటికీ రాష్ట్రం వాటా సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించకపోవడం వలన రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని ఆయన విరుచుకుపడ్డారు. 2026 కేంద్ర బడ్జెట్లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి దేశవ్యాప్తంగా సుమారు 12,200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాటా చెల్లించకపోవడం వలన కేంద్రం నుంచి రావాల్సిన నిధులు మన రాష్ట్ర రైతులకు అందక రైతులు చెల్లించిన ప్రీమియం వృధాగా పోగా రైతుల ఆశలపైన నీళ్లు చెల్లిందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు.అదేవిధంగా గత జగనన్న ప్రభుత్వంలో తొలి ఏడాది 2020 డిసెంబర్ మాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 9.48 లక్షల మంది రైతులకు 1252 కోట్ల రూపాయల నిధులు పసలు బీమా యోజన పథకం ద్వారా రైతుల ఖాతాలకు జమ అయినాయి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల అయినప్పటికీ మన జిల్లా రైతులకు ఒక రూపాయి కూడా ఇప్పటివరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా లబ్ధి చేరకపోవడం ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర వేసుకుందని ఆయన మండిపడ్డారు.వైయస్సార్ కడప జిల్లాలో ముఖ్యంగా వరి, కంది, వేరుశనగ ,మినుము, ప్రత్తి, శనగ, పెసర మొదలైన పంటలను సుమారు రెండు లక్షల ఎకరాలలో సాగు చేస్తున్నారన్నారు. ఇందుకు సంబంధించి సుమారు 1,30,000 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా కేవలం గత సంవత్సరం 80 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు మాత్రమే జిల్లాకు వచ్చినట్లు తెలుస్తోందని, ఇందులో ప్రధానంగా 48 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం 30 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రైతులకు అందుబాటులో ఉంచారని, రైతులకు సకాలంలో కావలసిన ఎరువులు పంపిణీ చేయలేక ప్రధానంగా యూరియా 266.50 రూపాయలు ఒక బస్తా ఎమ్మార్పీ ధర ఉండగా అందుకు భిన్నంగా బ్లాక్ మార్కెట్లో 400 నుంచి 500 రూపాయల వరకు రైతులు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఒకవైపు రైతులకు కావాల్సిన ఎరువులు సకాలంలో అందక మరొకవైపు అధిక రేట్లకు వెచ్చించి రైతులు అప్పులు పాలు అవుతున్నారని ఆయన వివరించారు.వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు కావలసిన వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు గత రెండు సంవత్సరాలుగా సబ్సిడీలో రైతులకు అందక రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. రైతులు పండించిన పంటల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని, మరొకవైపు పండించిన ఉత్పత్తులకు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు పండించిన ఉత్పత్తులకు ముందస్తుగా మద్దతు ధర ప్రకటించడం మరియు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలబడిందని ఆయన కితాబు ఇచ్చారు.గత ప్రభుత్వంలో రైతులు పండించే పంటలకు అకాల వర్షాలు మరియు ఈదులుగాలు వలన తీవ్ర నష్టం వాటిల్లినప్పుడు పంట నష్టపరిహారాన్ని అదే పంట సీజన్లో నష్టపోయిన 30 రోజుల లోపల ఆయా రైతులకు నష్టపరిహారాన్ని నేరుగా వారి ఖాతాలో జమ చేసే విధానం ఉండేది నేటి ప్రభుత్వంలో అకాల వర్షాల వలన మరియు ఈదురుగాలుల వలన నష్టపోయిన పంటలకు గత రెండు సంవత్సరాలుగా మన జిల్లాకు సంబంధించి నిధులు విడుదల కాకపోవడం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర వేసుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు.రాష్ట్ర ప్రభుత్వం నాటి ఎన్నికల హామీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక్కొక్క రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తామని ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ తో కలిపి 20 వేల రూపాయలను ఒక్కొక్క రైతుకు మూడు విడతలుగా ఇవ్వడం ఎన్నికల హామీ ఉల్లంఘనగా పరిగణించాలన్నారు.అదేవిధంగా గత సంవత్సరం జిల్లా వ్యాప్తంగా సుమారు 60 మంది రైతులకు 80 శాతం సబ్సిడీలో డ్రోన్లు ఇవ్వడం జరిగింది ఒక్కొక్క డ్రోన్ పది లక్షల రూపాయలు పూర్తి ధర కాగా 80 శాతం సబ్సిడీ తో ఇవ్వడం జరిగిందని,ఇందులో భారీగా అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని కేవలం 4 లక్షల రూపాయలు పూర్తి ధర తో అందుబాటులో ఉన్నాయని వీటిని పది లక్షల రూపాయలు పూర్తి ధర గా నిర్ణయించడం మరియు 80 శాతం సబ్సిడీ ఇవ్వడం రైతులను నట్టేట ఉంచడం కాదా?అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

## శనిగరం గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన: సిద్దిపేట జిల్లా డిసిపి కుషాల్కర్

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్,**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్ ప్రై.లీ. గ్రీన్వేస్ బయోఎనర్జి ప్రై.లీ. కంపెనీ వారి సౌజన్యంతో సహకారంతో 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, ఇట్టి ప్రారంభం మహోత్సవ వేడుకలకు సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో సీసీ కెమెరాలను ప్రారంభించడం కోసం ముఖ్య అతిథిగా అదనపు డిసిపి కుషాల్కర్ విచ్చేసి సీసీ కెమెరాల ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. అధునిక సాంకేతికతను కలిగిన సీసీ కెమెరాలను గ్రామంలోని. ప్రధాన కూడళ్లు బస్‌స్టేషన్, గ్రామం ఎంట్రీ, ఎగ్జిట్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా,రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి నిషేధిత గంజాయి, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నియంత్రించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని,గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ శ్రీను,కోహెడ ఎస్సై అభిలాష్, గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పెరుక బుచ్చయ్య, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,మహళలు పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది: ఉదయం న్యూస్ , మే 15 :**

కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు అన్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్, రహీంఖాన్ పేట గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, పొత్తూరు, బోయినిపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## పివిటిజిల సామాజిక,ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి, వారు ప్రతి ఒక్కరూ కుటుంబ సర్వేను సహకరించండి

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ.**

**ఉదయం న్యూస్ ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు):**



మే.15: కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన లో భాగంగా పివిటిజి కుటుంబల యొక్క సమాచారం కొరకు నిర్వహిస్తున్న సర్వేకు మండల అభివృద్ధి అధికారి ముఖ్య భూమిక తీసుకొని ఈ యొక్క సర్వేను శత శాతం పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ ఆదేశించారు.భారతదేశంలోని గిరిజన జాతులలో అత్యంత అట్టడుగున ఉన్న వర్గాలైన, పివిటిజి కుటుంబాల యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి భారతదేశ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాలు దీర్ఘకాలికంగా అభివృద్ధిలో ఉన్న అంతరాలను తగ్గించడానికి మరియు దేశవ్యాప్తంగా ప్రతి పివిటిజి కుటుంబనికి అవసరమైన సేవలు అందేలా చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నాది. సమగ్ర అభివృద్ధి ఫలితాలను సాధించడానికి, పివిటిజి కుటుంబాలకు అవసరమైన పథకాలు, ప్రయోజనాలు అందించడానికి వారి అందించే పథకాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ కలసి వారి అభివృద్ధి లక్ష్యం తో పనిచేస్తున్నాయి.అందుకు గాను, పివిటిజి కుటుంబలను గుర్తించి, ధృవీకరించబడిన కుటుంబల వివరాలు, వారి స్థాయి సమాచారంను రూపొందించడానికి కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ సర్వే సేతు అనే మొబైల్ సర్వే అప్లికేషన్‌ను ద్వారా ప్రతి పివిటిజి కుటుంబల యొక్క సమాచారంను సేకరిస్తుంది.ఈ సమాచారం సేకరణలోభాగంగా ప్రభుత్వం ద్వారా నియమించిన సర్వేయర్లు ప్రతి కుటుంబన్ని సందర్శించి సర్వే చేయడం జరుగుతుంది.

## నారాయణపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు పరిశీలించిన: ఎంపీడీవో కృష్ణయ్య

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నారాయణపూర్ గ్రామంలో ఎన్ఆర్ ఈజిఎస్ పనులు పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య ఆయన మాట్లాడుతూ.వేసవి కాలము ఎండలు ఉన్నందున కూలీలందరు ఉదయము 6 గంటలకు లోపు పనికి హాజరుకావాలని ఆయన అన్నారు. పనిచేసిన అందరికీ కూలి డబ్బులు వారం కాకముందే అందరి అకౌంట్స్ నందు జమ చేయడం జరుగుతుందన్నారు. కూలీలు అందరూ పెద్ద మొత్తంలో రావాలని కోరారు. శుక్రవారం 180 మంది కూలీలు హాజరయ్యారు ఆయన అన్నారు. ఎక్కువ సంఖ్యల కూలీలు వచ్చే విధంగా చూసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్,పంచాయతీ కార్యదర్శి రాజక కుమార్ ఆదేశించారు.పనులు జరుగుతున్న ప్రదేశంలో హరి పుష్పలత, పాలకవర్గం ఏర్పాటుచేసిన అల్పాహారం కూలీలకు స్టీల్ ప్లేట్ల లో ఉపయోగించారు. కూలీలకు అందరికీ ప్లాస్టిక్ ప్లేట్లను వాడ వద్దని ప్లాస్టిక్ వలన వివిధ రకాల జబ్బులు రావడం జరుగుతుందని నిషేధించాలని అన్నారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...

**కొలిమిగుండ్ల మే 15 ఉదయం న్యూస్**




బనగానపల్లి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బారులో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వినతి పత్రాలను అందజేశారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి వాటిని పరిష్కరిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూడిక తొలగింపుతో ప్రాతకోట చెక్‌డ్యామ్‌లకు మళ్లీ జీవకళ

**రైతు ఆశలకు ఊపిరిగా కేసీ కెనాల్ నీరు**

**నంద్యాల .మే 15 :-ఉదయం న్యూస్ ప్రతినిధి**

కాల్వ శుభ్రపరిచే పనులతో మళ్లీ కళకళలాడనున్న సాగు భూములుచిన్న రైతులకు పెద్ద భరోసాగా చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణపాతకోట రైతుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతున్న నీటి ప్రవాహంనంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలోని ప్రాతకోట గ్రామం... ఒకప్పుడు వేసవి రాగానే నీటి కొరతతో ఆందోళన చెందే రైతుల ఊరు. ఇప్పుడు మాత్రం పూడికతీత పనులతో మళ్లీ ఆశలతో కళకళలాడుతోంది. కేసీ కెనాల్ నీటిని ఆధారంగా చేసుకుని సాగు సాగించే ఈ గ్రామ రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయి పునరుద్ధరణ పనులు.లక్ష్మాపురం గ్రామపంచాయతీకి మజారా గ్రామంగా ఉన్న ప్రాతకోట ప్రస్తుతం ప్రత్యేక గ్రామపంచాయతీగా అభివృద్ధి చెందింది. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవించే ఈ గ్రామ ప్రజలు వరి, వేరుశనగ, మొక్కజొన్న వంటి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. గ్రామం సమీపంలోని నేలగాని పెద్దవంక కాల్వ లక్ష్మాపురం వద్ద ప్రారంభమై ప్రాతకోట మీదుగా ప్రవహిస్తూ మూడు చెక్‌డ్యామ్‌లను నింపి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది. సుమారు 8 కిలోమీటర్ల పొడవునా ప్రవహించే ఈ కాల్వ ప్రాతకోట రైతులకు జీవనాడిగా నిలుస్తోంది.ఈ కాల్వ ద్వారా నిండే చెక్‌డ్యామ్‌లలోని నీరు సుమారు 40 ఎకరాల భూమికి సాగునీటిని అందిస్తోంది. ముఖ్యంగా ఒక ఎకరం చొప్పున చిన్నచిన్న భూములు కలిగిన రైతులకే ఇది ప్రధాన ఆధారం. కొందరు మోటార్ల సహాయంతో, మరికొందరు చిన్న కాలువలు తీసుకుని తమ పొలాలకు నీటిని మళ్లించుకుంటూ పంటలను సాగు చేస్తున్నారు. సాగునీరు అందుబాటులో ఉండటంతో రైతుల ఆర్థిక పరిస్థితులు కూడా మెరుగుపడుతున్నాయి. అయితే గత రెండేళ్లుగా కాల్వలో పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సాఫీగా సాగలేదు. ఫలితంగా చెక్‌డ్యామ్‌లు పూర్తిస్థాయిలో నిండక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంటల సాగు తగ్గిపోవడంతో పాటు పశువులకు తాగునీటి సమస్య కూడా ఏర్పడింది.రైతుల ఇబ్బందులను సమయానికి గుర్తించిన జిల్లా యంత్రాంగం తక్షణమే చర్యలకు దిగింది. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి ప్రత్యేక చొరవతో రూ.5.16 లక్షల వ్యయంతో కాల్వ పూడికతీత పనులు వేగవంతంగా చేపట్టారు. గత నాలుగు వారాలుగా నిరంతరంగా సాగుతున్న ఈ పనులతో కాల్వ పూర్తిస్థాయిలో శుభ్రపడి, నీటి ప్రవాహం మళ్లీ సజావుగా పునరుద్ధరించబడుతోంది. దీంతో సాగునీటి సమస్యలు తొలగి పంటలకు మేలు జరుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో చిన్న నీటివనరుల పునరుద్ధరణ రైతులకు ఎంతో మేలు చేస్తుంది. పూడికతీత పనుల ద్వారా చెక్‌డ్యామ్‌లు పూర్తిస్థాయిలో నిండితే సాగునీరు మాత్రమే కాదు, భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుంది. చిన్న రైతులకు ఇది పెద్ద బలంగా మారుతుంది. ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి పనులను నిరంతరం చేపడుతోంది" అని తెలిపారు. పూడికతీత పనులు పూర్తయిన తర్వాత చెక్‌డ్యామ్‌లు మళ్లీ నీటితో కళకళలాడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పంటలకు సమృద్ధిగా నీరు అందడమే కాకుండా పశువులకు తాగునీరు, వ్యవసాయ అవసరాలకు అవసరమైన నీటి నిల్వలు అందుబాటులో ఉంటాయని చెబుతున్నారు.'ముందు నీళ్లు సరిగా రాక పంటలు ఎండిపోయేవి. ఇప్పుడు కాల్వ శుభ్రం చేస్తుండటంతో మళ్లీ మంచి రోజులు వస్తాయని నమ్మకం వచ్చింది" అని రైతులు ఆనందంగా చెబుతున్నారు. ఒక చిన్న కాల్వ... మూడు చెక్‌డ్యామ్‌లు... నలభై ఎకరాల సాగు... కానీ వాటి వెనుక వందలాది ఆశలు, రైతు కుటుంబాల భవిష్యత్తు దాగి ఉంది. ప్రాతకోటలో జరుగుతున్న ఈ పూడికతీత పనులు కేవలం అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదు... గ్రామీణ రైతు జీవితాల్లో నమ్మకాన్ని తిరిగి నింపుతున్న నిజమైన విజయగాథ.

## బండి భగీరథ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్ష్యంగా కొనసాగిస్తున్న..దుష్ప్రచారాన్ని వెంటనే ఆపేయండి.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఇప్పటి వరకు బండి సంజయ్ ను టార్గెట్ చేస్తూ ప్రసారం చేసిన వీడియో క్లిప్పింగులను, పత్రికా క్లిప్పింగులను,డిజిటల్ కంటెంట్, వాల్ పోస్టర్లను తొలగించండి.

ఈనెల 26లోపు ఆయా వీడియో క్లిప్పింగులను, డిజిటల్, పత్రికా కథనాలను, పోస్టర్లను తొలగించకపోతే చర్యలు తప్పవు, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు.. ఇకపై బండి సంజయ్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరిక..

## ముదిరెడ్డి పల్లె తిప్పిరెడ్డిపల్లె గ్రామాల నీటి సమస్య తీరబోతుంది



**మైదుకూరు ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి నిరంతర కృషి ఫలితంగా ముద్దిరెడ్డిపల్లె మరియు తిప్పిరెడ్డిపల్లె గ్రామాల ప్రజల దీర్ఘకాలిక నీటి సమస్యకు పరిష్కారం లభించబోతోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి గారు తెలిపారు.అందులో భాగంగా ఈ రోజు ముద్దిరెడ్డిపల్లె నందలి ఓబుల చెరువును ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి గారు అధికారులతో కలిసి సందర్శించి, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ, "మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును 6 నెలల్లో పూర్తి చేసి ముద్దిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె గ్రామాల ప్రజలకు సాగునీరు అందిస్తాము" అని హామీ ఇచ్చారు.అలాగే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పూర్తయితే రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి, వేల ఎకరాలకు నీరు అందడంతో పాటు భూగర్భ జలాల స్థాయులు పెరిగి వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

న్యూఢిల్లీప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష–యూజీని (నీట్–యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

## వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

న్యూఢిల్లీ నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వారు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం

## ట్రంప్ కుంపటితో ఆర్థజక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమురు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రో, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను

ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ ప్రక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ–ప్లేసమెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి– ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఈనెల 20న మండల సర్వసభ్య సమావేశం.

ఫోటో రైట్ అప్.. మాట్లాడుతున్న ఎంపీడీవో భాగ్యలక్ష్మి.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



ఈనెల 20వ తేదీన రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం 20వ తేదీన ఉదయం 10:30 కు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు మబ్బు బాలస్వామి అధ్యక్షతన సమావేశము ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు కోఆప్షన్ సభ్యులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండలంలోని ఆయా శాఖల అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఎంపిడిఓ తెలిపారు.

## నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు

**నంద్యాల మే 15 :- ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల పట్టణంలోని రైతు నగరంలో రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి ఫరూక్ జన్మదినాన్ని పురస్కరించుకుని హరిబాబు నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలు మరియు నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధుల ఆశ్రమంలో టిఫిన్ కార్యక్రమాన్ని నిర్వహించి వారితోపాటు మంత్రి ఫరూక్, చైర్మన్ హరిబాబు కలిసి టిఫిన్ చేశారుఈ సందర్భంగా గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధిలోనూ, మైనారిటీల సంక్షేమంలోనూ మంత్రి ఫరూక్ పోషిస్తున్న పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## సిరివెళ్ల మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త పి


**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




గురుమూర్తి గారు నిన్న మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా వెంకటాపురం గ్రామ సమీపంలో కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు.ఈ విషాద వార్త తెలుసుకున్న రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు ఇసుకపల్లి గ్రామానికి చేరుకొని గురుమూర్తి గారి భౌతికకాయానికి నివాళు లర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మండల పరిధిలోని పలువురు నాయకులు మరియు గ్రామస్తులతో మాట్లాడుతూ "గురుమూర్తి వంటి నిబద్ధత కలిగిన మంచి కార్యకర్తను ప్రమాదవశాత్తు కోల్పోవడం ఎంతో బాధాకరం" అని తెలిపారు.గురుమూర్తి గారి మృతిపట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## అమర వీరుడు సుఖ్‌దేవ్ థాపర్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు తెలిపినవైఎస్ఆర్సిపి సమన్వయకర్త

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**




భారత స్వాతంత్ర్య సమరంలో తన ప్రాణాలను అర్పించి యువతలో దేశభక్తి జ్యోతిని వెలిగించిన మహా విప్లవ వీరుడు సుఖ్‌దేవ్ థాపర్ గారిని ఈ సందర్భంగా గౌరవపూర్వకంగా స్మరించుకుంటున్నాము.

భగత్‌సింగ్, రాజ్‌గురు లతో కలిసి బ్రిటిష్ పాలనకు ఎదురు నిలిచి దేశ స్వేచ్ఛ కోసం పోరాడిన ఆయన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

దేశం కోసం అంకితభావంతో జీవించిన సుఖ్‌దేవ్ గారి ఆశయాలు నేటి యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం జుఇఖుఫ్శ్రీఎ నియోజకవర్గం నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# లాభాల్లో ముగిసిన దేశీయ మార్కెట్






దేశీయమార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు, అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో మన సూచీలు లాభాల్లో కదలాడాయి. బ్యాంక్, ఫార్మా, లోహ రంగ స్టాక్స్ రాణించడంతో నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 800 పాయింట్ల వరకు పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 74,947 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 75,681 గరిష్ఠానికి చేరింది. చివరకు 789 పాయింట్ల లాభంతో 75,398 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 277 పాయింట్లు పెరిగి, 23,689 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.73 వద్ద సెటిల్ అయింది. నిఫ్టీ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ లాభాల్లో కదలాడాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ స్టాక్స్ నష్టపోయాయి. గురువారం ఆసియా మార్కెట్లు జపాన్ నిక్కీ దక్షిణ కొరియా కొస్పి, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. అలాగే అమెరికా-చైనా మధ్య చర్చలతో సానుకూల ఫలితాలు వస్తాయని మదుపర్లు ఆశిస్తున్నారు. చమురు ధరలు ఇప్పటికీ భగ్గుమనే అంటున్నా.. వారు ఈ చర్చలపైనే ఆశలు పెట్టుకున్నారు. టెలికాం ఆపరేటర్ భారతీ ఎయిర్‌టెల్ త్రైమాసిక ఫలితాలు సైతం నేటి లాభాలకు దోహదం చేశాయి.





# అదరగొట్టిన తిలక్‌వర్మ

## ఉత్కంఠ పోరులో పంజాబ్‌పై ముంబయి విజయం

ధర్మశాల: పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ముంబయి ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 201 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. తిలక్ వర్మ (75; 33 బంతుల్లో6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదిరే ఇన్నింగ్స్‌తో ముంబయిని గెలిపించాడు. రికెల్టన్ (48; 23 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. విల్ జాక్స్ (25; 10 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) చివర్లో దూకుడుగా ఆడాడు. పంజాబ్ బౌలర్లలో ఒమర్జాయ్ 2, యాన్సెన్, చాహల్ ఒక్కో వికెట్ తీశారు. వరుసగా ఐదో ఓటమి చవిచూసిన పంజాబ్ ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. 12 మ్యాచ్‌ల్లో నాలుగో విజయం అందుకున్న ముంబయి ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (57; 32 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అజ్మతుల్లా ఒమర్జాయ్ (38; 17 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) చివర్లో మెరుపులు మెరిపించాడు. ప్రియాంశ్ ఆర్య (22), కూపర్ కనోలీ (21) పరుగులు చేశారు. పంజాబ్ చివరి మూడు ఓవర్లలో 53 పరుగులు చేయడం విశేషం. ముంబయి బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 4, దీపక్ చాహర్ 2, కార్బిన్ బాష్, రాజ్ బవా ఒక్కో వికెట్ పడగొట్టారు.



# భారత్-ఎ కెప్టెన్‌గా తిలక్ వర్మ

## వైభవ్ సూర్యవంశీకి చోటు




భారత్-ఎ జట్టు ముక్కోణపు సిరీస్ కోసం జూన్‌లో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. జూన్ 9 నుంచి ప్రారంభంకానున్న ఈ ట్రై సిరీస్‌లో భారత్ ఎ, శ్రీలంక ఎ, అఫ్గానిస్థాన్ ఎ జట్లు తలపడనున్నాయి. ఈ సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ జట్టును ఎంపిక చేసింది. తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు. వైస్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్‌ను ఎంపిక చేశారు. టీనేజీ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కింది. ఈ ముక్కోణపు సిరీస్‌లో ప్రతి జట్టు మిగతా రెండు జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడతాయి. టాప్-2లో నిలిచిన జట్లు ఫైనల్‌లో తలపడతాయి. మ్యాచ్‌లన్నింటికీ దంబుల్లా ఆతిథ్యమివ్వనుంది. ముక్కోణపు పోరు ముగిసిన తర్వాత భారత్-ఎ, శ్రీలంక-ఎ రెండు మల్టీ డే మ్యాచ్‌లు ఆడతాయి. గాలెలో జరిగే ఈ మ్యాచ్‌లకు త్వరలో జట్టును ప్రకటిస్తామని బీసీసీఐ పేర్కొంది.

**ముక్కోణపు సిరీస్‌కి భారత్-ఎ జట్టు:** తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాంశ్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్జ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్‌కీపర్), కుమార్ కుషాగ్రా (వికెట్‌కీపర్), విప్రాజ్ నిగమ్, యశ్ ఠాకూర్, యుధ్వీర్ సింగ్, అంశుల్ కాంబోజ్, అర్షద్ ఖాన్.

**అఫ్గాన్‌తో ఏకైక టెస్టు, వన్డే సిరీస్‌కు జట్టు ప్రకటన అప్పుడేనా!**

ఐపీఎల్ 2026 సీజన్ ఫైనల్ మే 31న జరగనుంది. తర్వాత కొన్ని రోజులకే టీమ్‌ఇండియా వరుస మ్యాచ్‌లతో బిజిబిజీ కానుంది. జూన్ 6 నుంచి టీమ్‌ఇండియా, అఫ్గానిస్థాన్ మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ మొదలుకానుంది. అదే నెల 14 నుంచి అఫ్గాన్‌తోనే మూడు వన్డేలు ఆడనుంది. స్వదేశంలో జరగనున్న ఈ రెండు సిరీస్‌లకు మే 19న భారత టెస్టు, వన్డే జట్లను ఎంపిక చేసే అవకాశముందని వార్తలొస్తున్నాయి.




## ఇన్‌స్టాగ్రామ్‌లో స్నాప్‌చాట్ తరహా ఫీచర్

మెటాకు చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఇన్‌స్టాగ్రామ్ కొత్త సదు-పాయాన్ని తీసుకొచ్చింది. స్నాప్‌చాట్‌కు పోటీగా ఇన్‌స్టాలోనూ 'ఇన్‌స్టాంట్స్' పేరుతో క్విక్ ఫొటో షేరింగ్ సదుపాయాన్ని తెచ్చింది. దీనికి సంబంధించి ఓ యాప్‌ను కూడా లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. దీని సాయంతో వినియోగదారులు యాప్‌లోని కెమెరాను ఉపయోగించి ఒకే ట్యాప్‌తో ప్రస్తుతానికి సంబంధిత రియల్, అన్‌ఫిల్టర్డ్ ఫొటోలను స్నేహితులకు నేరుగా షేర్ చేయొచ్చు. ఇందుకు సంబంధించిన వీడియోను మెటా తన బ్లాగ్‌లో పోస్టు చేసింది. ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌బాక్స్‌లో రైట్ కార్నర్‌లో చివర్లో ఇన్‌స్టాంట్ లైవ్ ఆప్షన్ కనిపిస్తుంది. సింగిల్ కెమెరా ట్యాప్‌తో ఫొటోలు షేర్ చేయొచ్చు. వాటికి క్యాప్షన్లనూ జోడించే సదుపాయం ఉంది. కానీ ఎడిట్ ఆప్షన్ ఉ ండదు. ఇవి షేర్ చేసిన అనంతరం చాట్ లిస్ట్‌లో 24 గంటల పాటు ఉ ంటాయి. మీరు పంపిన వాటికి మీ స్నేహితులు రిప్లయ్ ఇచ్చే సదుపాయం ఉంది. పొరపాటున పంపిన ఫొటోలను అవతలి వ్యక్తి చూడకముందే వెనక్కి తీసుకునేలా అన్‌డూ ఆప్షన్ ఇచ్చారు. భద్రత దృష్ట్యా ఇందులో స్క్రీన్‌షాట్లు తీయడం, స్క్రీన్‌రికార్డులు చేయడాన్ని మెటా పూర్తిగా నిలిపివేసింది. ఇన్‌స్టాగ్రామ్ ఐడీతోనే ఇన్‌స్టాంట్‌లో లాగిన్ అవ్వొచ్చు. టీనేజర్లు ఈ యాప్‌ను మొదటిసారి డౌన్‌లోడ్ చేసినప్పుడు తల్లిదండ్రులకు అలర్ట్ వెళు ంది. ప్రస్తుతం కొన్ని దేశాల్లోనే అందుబాటులోకి తెచ్చారు. త్వరలోనే యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది.




## అమెరికా దిగ్గజ సంస్థల్లో లేఆఫ్‌లు..!

ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ 'సిస్కో'.. మరోవిడత ఉద్యోగ కోతలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో దాదాపు 4,000 మందిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఇది మొత్తం సిబ్బందిలో 5 శాతం కంటే తక్కువని పేర్కొంది. దీర్ఘకాలిక వృద్ధికి సంబంధించిన రంగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నంలో భాగంగానే ఈ మార్పులు ఉన్నాయని సీఈవో చక్ రాబిన్స్ వివరించారు. మరోవైపు.. మూడో త్రైమాసికంలో 12 శాతం వృద్ధితో 15.8 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరినట్లు కంపెనీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ వందల సంఖ్యలో ఉ ద్యోగాలను తొలగించనుంది. మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం అంటే దాదాపు 875 మందిని తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు పలు మార్పులు అమలుచేశామని ఈ అమెరికా సంస్థ ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. మరోవైపు వాల్‌మార్ట్ 1000 మంది ఉద్యోగులను తొలగించనుంది లేక వేరే విభాగాలకు బదిలీ చేయనుంది. ఈ విషయాన్ని అమెరికాకు చెందిన ప్రముఖ సంస్థ వాల్‌మార్ట్ వెల్లడించింది. గ్లోబల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొడక్ట్ బృందాలను విలీనం చేయనుంది.

## వర్క్‌ఫ్రమ్ హోమ్‌పై హర్షగోయెంకా పోస్ట్

పశ్చిమాసియా సంక్షోభం వేళ ప్రధాని మోదీ ప్రతిపాదించిన పలు పొదుపు చర్యలు పాటించేందుకు ఆర్‌పీజీ గ్రూప్ సిద్ధమైంది. దానిలో భాగంగా ఇప్పటికే ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆ సంస్థ ఛైర్మన్ హర్ష గోయెంకా వెల్లడించారు. "ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు తగ్గట్టుగా మా ఆర్‌పీజీ గ్రూప్ స్పందించింది. ఇతర కార్పొరేట్ సంస్థలు కూడా దానిని పాటిస్తాయని ఆశిస్తున్నాను" అంటూ ఉద్యోగులకు జారీ చేసిన అంతర్గత అడ్వైజరీని గోయెంకా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. విదేశీ ప్రయాణాలను కనిష్ఠస్థాయికి తగ్గించుకోవాలి.. దేశీయ విమాన ప్రయాణాలను గణనీయం గా తగ్గించుకోవాలి, నగరాల మధ్య రాకపోకలను సాధ్యమైనంత నివారిం చుకోవాలి. ఇంటినుంచి పనిచేయగల ఉద్యోగులను ఆ దిశగా ప్రోత్సహిం చాలి. నిత్యం జరిగే అంతర్గత సమీక్షలు, సమావేశాలను సాధ్యమైనంతగా వర్చువల్‌గా నిర్వహించాలి. ఉద్యోగులు కార్ పూలింగ్, ప్రజా రవాణా వైపు మొగ్గు చూపాలి. అలాగే ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు మారాలని గ్రూప్ కంపెనీలకు సూచించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో అంతర్జా తీయంగా ఇంధన సంక్షోభం నెలకొంది. చమురు ధరలు భగ్గుమంటు న్నాయి. మన దిగుమతుల్లో చమురు, బంగారం కొనుగోలుకే అధికభాగం విదేశీ మారక నిల్వలను వినియోగిస్తున్నాం.. వీటిని జాగ్రత్తగా ఖర్చు చేయాల్సిన అవసరముంది. ఇప్పటికే మోదీ సూచనలతో ప్రభుత్వపరంగా జరిగే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థలు చర్యలు తీసుకునేందుకు ముందుకు వస్తున్నాయి. తమ సంస్థ ఉద్యోగులు తప్పకుండా వారంలో ఒకరోజు ఇంటినుంచి పనిచేయాలని షాదీ.కామ్ సీఈఓ అనుపమ్ మిత్తల్ ఇప్పటికే ప్రకటించారు.




## మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ..

ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో ప్రయాణం అద్భుతంగా ఉందంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ అవుతోంది. మోదీ జాకెట్ ధరించి.. ఒక సాధారణ ప్రయాణికుడిలా ఖోస్రోషాహి మెట్రోలో ప్రయాణించారు. 'లక్షలాది మంది ప్రజలు తమ రోజువారీ విధులకు వెళ్లేందుకు ఈ మెట్రోను ఉ పయోగిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉబర్ యాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకుని తన ప్రయాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రయాణం ఎంతో సాఫీగా, సమర్థవంతంగా సాగింద న్నారు. సాధారణ ప్రజలకు ఇది అందుబాటు ధరలో ఉందని, నమ్మదగినదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉబర్ కేవలం కార్ రైడ్‌లకే పరిమితం కాదన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు, మెట్రో వ్యవ స్థలతో సహా అన్ని రవాణా మార్గాలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావడ మే తమ కంపెనీ లక్ష్యమన్నారు. భారత్‌లోని ప్రజా రవాణా వ్యవస్థలతో ఉ బర్ తన భాగస్వామ్యాన్ని పెంచుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా తమ యాప్ ద్వారా కోటికి పైగా మెట్రో రైడ్‌లు బుక్ అయ్యాయన్నారు.



# మేం విడిపోతున్నాం

## నటి మౌనీరాయ్ ప్రకటన





నటి మౌనీరాయ్, ఆమె భర్త సూరజ్ నంబియార్ విడిపోతున్నట్టు ఇటీవల ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. తాము విడిపోతున్నట్టు ఇరువురు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. పరస్పర అంగీకారంతోనే తాము సెపరేట్ అవుతున్నట్టు తెలిపారు. ఈ కష్ట సమయంలో ప్రైవసీ ఇస్తారని ఆశిస్తున్నామని, ఇద్దరిలో ఎవరి గురించీ అసత్య ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. 2022 జనవరిలో వీరి వివాహం జరిగింది. ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని రోజుల క్రితం ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడాకుల ప్రచారం ఊపందుకుంది. దీనిపై స్పందిస్తూ.. అవాస్తవాలను ప్రచారం చేయడం ఆపాలంటూ మౌనీరాయ్ బుధవారం పోస్టు పెట్టడం గమనార్హం. దుబాయ్‌లో వ్యాపారాలు నిర్వహించే సూరజ్ నంబియార్‌తో పెళ్లికి ముందే మౌనీరాయ్‌కు పరిచయం ఉంది. 'నాగిని' సీరియల్‌తో బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర చిత్రాల్లో వెండితెరపైనా సందడి చేశారు. పలు ప్రత్యేక గీతాలతోనూ అలరించారు.

# కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

### చివరి నిముషంలో షోలు రద్దు




తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు. అయితే తదుపరి షోలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించి నిర్మాతల పాత బకాయిలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# మైసా కోసం


# రష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

# పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా చేస్తున్నట్లు సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.



# డైలాగులు లేకుండా నటించడమే అతి పెద్ద సవాల్

కన్నడ యంగ్ బ్యూటీ రుక్మిణి వసంత్ ఇప్పుడు సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. 'సప్తసాగరాలు దాటి' అనే డబ్బింగ్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి తన సహజమైన నటనతో అనతికాలంలోనే భారీ పాపులారిటీ సంపాదించుకుంది. ఇక 'కాంతార' సినిమా సక్సెస్‌తో ఈమె క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయింది. ప్రస్తుతం రుక్మిణి చేతిలో వరుసగా స్టార్ హీరోల సినిమాలు ఉన్నాయి. ఈక్రమంలో.. తాజాగా రుక్మిణి సినిమా రంగం, మోడలింగ్ మధ్య ఉన్న తేడా గురించి చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో పంచ్ డైలాగులు చెప్పడం, యాక్షన్ సీక్వెన్స్‌లలో నటించడం వంటివి కొంతవరకు మేనేజ్ చేయవచ్చని ఆమె అభిప్రాయపడింది. కథా నేపథ్యం, సంభాషణలు నటనకు తోడ్పడతాయని తెలిపింది. కానీ మోడలింగ్ రంగం అలా కాదని, అక్కడ ఒక్క మాట కూడా మాట్లాడకుండా.. భావాలను, అభినయాన్ని పండించాల్సి ఉంటుందని చెప్పింది. ఏమీ మాట్లాడకుండా కెమెరా ముందు భావాలను పండించడమే ఒక మోడల్‌కు అతిపెద్ద సవాల్ అని ఆమె పేర్కొంది. సినిమా రంగంలో తానూ ప్రస్తుతం ఇదే విషయాన్ని నేర్చుకుంటున్నానని రుక్మిణి వెల్లడించింది. కేవలం డైలాగుల మీద ఆధారపడకుండా, తన అభినయంతో ప్రేక్షకులను ఎలా మెప్పించాలో ప్రాక్టీస్ చేస్తున్నానని ఆమె చెప్పిన తీరును నెటిజన్లు అభినందిస్తున్నారు... కాగా.. రుక్మిణి వసంత్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఈ అమ్మడు కన్నడ రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న 'టాక్సిక్' సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తోంది. దీనితో పాటు, తెలుగులో మోస్ట్ అవెటెడ్ ఫిలిం అయిన ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో రూపొందుతున్నాయి.

# విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు.




# కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.